ప్రజావాణికి 28 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 26 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 28 అర్జీలు అందాయని, వాటిలో 17 ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, వెటర్నరీ, మున్సిపల్‌శాఖలకు రెండేసి చొప్పున ఉన్నాయి. అదేవిధంగా మిషన్ భగీరథ, ఆర్‌అండ్‌బీ, లేబర్, పోలీస్, డీటీడీవో, భూముల సర్వే, గనుల శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని జిల్లా అధికారులు తెలిపారు. సమావేశంలో జెడ్పీ సీఈవో దేవసహాయం, స్పెషల్ అదనపు కలెక్టర్ కేఎల్ఐ అరుణరెడ్డి, డీపీవో కృష్ణ, సీపీవో భూపాల్‌రెడ్డి, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 11 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 11 ఫిర్యాదులు అందాయి. అదనపు ఎస్పీ రామేశ్వర్ ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశించారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు

పోలీసులకు భగవద్గీత పంపిణీ

పెంట్లవెల్లిలో ఎస్సై రామన్‌గౌడ్‌కు భగవద్గీతను అందజేస్తున్న జడ్జి జీవన్‌కుమార్

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక పోలీసులు, గ్రామస్తులకు సికింద్రాబాద్ జిల్లా జడ్జి జీవన్‌కుమార్ సోమవారం భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో సభ్యులు వెంకటరమణగౌడ్ ప్రభు, ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సన్మార్గంలో ప్రయాణించేందుకు దారి చూపేదే భగవద్గీత అన్నారు. ఇస్కాన్ సంస్థాపక ఆచార్యులు ఏసీ భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల వారి ఆదేశానుసారం భగవద్గీత గ్రంథాన్ని ప్రతి ఇంటికీ పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట్ల సురేందర్, ప్రవీన్, శేషేంద్రప్రసాద్, శివశంకర్ చారి, నరేశ్, రవికుమార్ శెట్టి, శ్రీకుమార్ ఉన్నారు.

అన్న చేతిలో తమ్ముడు హతం

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 26: పాతగొడవలను దృష్టిలో ఉంచుకొని తమ్ముడిని సొంత అన్న హతమార్చాడు. ఈ ఘటన ఆదివారం రాత్రి మండలంలోని పుల్లగిరిలో చోటుచేసుకున్నది. ఎస్సై భాస్కర్‌రెడ్డి కథనం ప్రకారం.. పుల్లగిరికి చెందిన సుంకరి ఆంజనేయులు(36), సత్తయ్య అన్నదమ్ములు. పక్కపక్కనే ఇండ్లు ఉండటంతో వారు తరచూ ఘర్షణపడేవారు. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి చిన్నగొడవ జరిగింది. దీంతో ఆగ్రహించిన అన్న సత్తయ్య రాడ్‌తో, కుమారుడు మహేశ్ గొడ్డలితో ఆంజనేయులుపై దాడి చేశారు. తలపై బాదడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం అందుకున్న నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్యగౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి, నిందితులు ఇద్దరితో పాటు సత్తయ్య భార్యను కూడా అదుపులోకి తీసుకున్నారు. సోమవారం మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

తాడూరు, ఫిబ్రవరి 26 : మండల పరిధిలోని పొల్కూరు, సిర్సవాడ, పాపగల్, ఇంద్రకల్, యత్మతాపూర్, తాడూరు గ్రామాల్లోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేసినట్లు ఆర్ఐ గోపాలకృష్ణ తెలిపారు. ఇంకా కొందరికి చెక్కులు రావాల్సి ఉందని, వాటిని కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రోహిణి, కల్యాణలక్ష్మి చెక్కుల లబ్ధిదారులు ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

24 గంటల విద్యుత్ సరఫరా

● విద్యుత్ ఎస్ఈ లీలావతి

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 26 : జిల్లాలో 24 గంటల పాటు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందని జిల్లా విద్యుత్ శాఖాధికారి లీలావతి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఈ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. వేసవిలో కరెంట్ కోతలు విధించడం లేదని, వ్యవసాయానికి ప్రతిరోజూ 6.7 మిలియన్ యూనిట్ల విద్యుత్ అందజేస్తున్నామన్నారు. జిల్లాలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కనెక్షన్ల కోసం ఇప్పటి వరకు 1.15 లక్షల సర్వీసులను గుర్తించామన్నారు. సమావేశంలో డీఈ శ్రీధర్‌శెట్టి, ఏడీఈ ఆదిశేషయ్యతదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే ప్రమోషన్లు ఇవ్వాలి

నాగర్‌కర్నూల్‌లో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ హెల్పర్లు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 26: పాత పద్ధతిలోనే అంగన్‌వాడీ హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్స్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఐసీడీఎల్‌లో 9 అంగన్‌వాడీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తే వెంటనే భర్తీ చేస్తామని ప్రకటించిందన్నారు. కానీ హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం విద్యార్హత ఎస్ఎస్సీ నుంచి ఇంటర్‌కు మార్చడం వల్ల చాలామంది నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య, కన్వీనర్ అశోక్, పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 26: తమకు వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ మూడు నెలలుగా వర్కర్లకు వేతనలు అందడం లేదన్నారు. అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో ప్రసన్నకుమారి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, కృష్ణయ్య, ఉన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి 26: అంగన్‌వాడీ ఆయాలకు పదో తరగతి విద్యార్హతతోనే ప్రమోషన్లు అందించాలని జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు మూడవత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం అచ్చంపేట ఆర్డీవో కార్యాలయం కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయ నాయబ్ తాసీల్దార్ నేనావత్ రాములు నాయక్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆయాలు జ్యోతి, కమల, మహిముదాబేగం, నాగలక్ష్మి, హైమవతి పాల్గొన్నారు.

కోమటికుంటలో విద్యార్థికి అస్వస్థత.. దవాఖానకు తరలింపు

దవాఖానకు చికిత్స పొందుతున్న బాలిక

లింగాల, ఫిబ్రవరి 26: మండలంలోని కోమటికుంట ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని దవాఖానకు పాలైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న కడెంలో కేశ్వరికి మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత వాంతులు, విరేచనాలు అయ్యాయి. సాయంత్రం 4గంటల వరకు అస్వస్థతకు గురి కావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, హుటాహుటిన లింగాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించి, చికిత్స అందించిన వైద్యులు ప్రాణహాని లేదని చెప్పడంతో కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

నూతన మీసేవా కేంద్రాల ఏర్పాటుకు మౌఖిక పరీక్ష

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 26: జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబోయే నాలుగు మీసేవా కేంద్రాలకు కలెక్టర్ భవనంలోని మౌఖిక పరీక్షను సోమవారం నిర్వహించారు. వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి, తాడూరు మండల కేంద్రం, కోడేరు మండలంలోని మైలారం, తీగలపల్లి గ్రామాలకు మీసేవా కేంద్రాల నిర్వహణ కొరకు 33 మంది దరఖాస్తు చేసుకున్నారు. 28 మంది అభ్యర్థులు ఈనెల 20న పరీక్ష రాశారు. వారిలో 12 మంది మౌఖిక పరీక్షలకు అర్హత సాధించగా, వారికి కమిటీ ఆధ్వర్యంలో మౌఖిక పరీక్షలను పూర్తి చేశారు. తుది ఫలితాలను త్వరలో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

లింగాల, ఫిబ్రవరి 26: మండల కేంద్రం శివారులో చెన్నంపల్లికి వెళ్లే రోడ్డు మార్గంలో ద్విచక్ర వాహనం బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకున్నది. మండలంలోని పద్మన్నపల్లికి చెందిన నేణావత్ స్వామి(47) లింగాలకు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మండల కేంద్రంలో సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గోతిలో పడగా, అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు నేణావత్ స్వామి గ్రామంలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని పంచనామా నిర్వహించారు.

రిజర్వేషన్ పాటించాలి

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 26: పట్టణంలోని గ్రంథాలయ కాంప్లెక్స్‌లోని షాప్‌లను ఎస్సీ రిజర్వేషన్ ప్రకారం కేటాయించాలని మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెకరేట్‌లో సూపరింటెండెంట్ అధికారికి వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు సుధాకర్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

లింగాల, ఫిబ్రవరి 26: మండలంలోని వడ్డెరాయవరంలో సోమవారం పబ్బతి ఆంజనేయస్వామి ఆలయం ఎదుట ధ్వజస్తంభ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, మాజీ ఎంపీపీ జగపతిరావు, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు శివయ్య,సభ్యులు లక్ష్మీనారాయణ, ఆనంద్, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు..

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఉత్సవ కమిటీ

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 26 : మండలం రఘుపతిపేట రామగిరి సీతారామచంద్ర స్వామి ఆలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా మంగళవారం ఉత్సవ మూర్తులకు మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ముగింపు ఉత్సవాలకు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు హాజరై స్వామి వారికి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుక, ఉపసర్పంచ్ రాజు, ఉత్సవకమిటీ చైర్మన్ రామస్వామి, సభ్యులు హరీశ్‌రెడ్డి, అంజయ్యగౌడ్, బాలస్వామి, నాగరాజు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు

: మండలంలోని రఘుపతిపేట రామగిరి సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఎడ్ల బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 14 జతల ఎద్దులు ఆయా మండలాల నుంచి పోటీల్లో పాల్గొన్నాయి. విజేతలుగా నిలిచిన వారికి పారితోషకాలు అందజేశారు. ఈ సందర్భంగా పోటీలకు ప్రజలు, రైతులు పెద్దఎత్తున తరలివచ్చి పోటీలకు తిలకించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ భీమయ్య ఉన్నారు.

మురుగుకాల్వ బాలేదని కోర్టులో కేసు నమోదు

● పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం చేసిన డీపీవో కృష్ణ

లింగాల, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని ఏకలవ్య కాలనీలో మురుగు కాల్వ నీళ్లు ఇంటి ఎదుట నిలిచి రోగాలబారిన పడుతున్నామని, కాలనీకి చెందిన యాదమ్మ అనే మహిళ ఆగస్టు-2023లో అచ్చంపేట కోర్టులో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌కు సమన్లు పంపినట్లు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి కృష్ణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి కృష్ణ కాలనీలో పర్యటించి పరిశీలించారు. చెత్తాచెదారం, మురుగు ఉండటంతో కార్యదర్శి భాగ్యమ్మపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలోగా మురుగు కాల్వ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో నెలపాటు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-319443-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

తిమ్మాజిపేటలో 144 సెక్షన్ అమలు

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 26: ఇంటర్ పరీక్షల సందర్భంగా ఈనెల 28 నుంచి మార్చి 14వరకు మండల కేంద్రంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తాసీల్దార్ మోహన్ తెలిపారు. పరీక్ష నిర్వహించే సమయంలో మండల కేంద్రంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు 284 మంది విద్యార్థులు రాస్తున్నట్లు అధికారులు తెలిపారు.

తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 26 : రానున్న వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో వెంకట్రాములు కార్యదర్శి రమేశ్‌కు సూచించారు. సోమవారం మండలంలోని మార్చాలలో గ్రామసభకు ఎంపీడీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కేఎల్ఐ పనులు వెంటనే పూర్తి చేయాలి

కల్వకుర్తి, ఫిబ్రవరి 26: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం 29వ ప్యాకేజీ మిగిలిపోయిన పనులు జూన్ వరకు వందశాతం పూర్తి చేయాలని జలసాధన కమిటీ నేత బండెల రాంచంద్రారెడ్డి అన్నారు. సోమవారం కేఎల్ఐ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేఎల్ఐ పనులు నత్తనడకన నడుస్తున్నాయని వేగవంతం చేయాలని చెప్పారు. పెండింగ్ పనులపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చేయాలని కోరుకుంటున్నారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

వెల్దండ, ఫిబ్రవరి 26 : మండలంలోని కొత్ర చౌరస్తాలో విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న శాస్త్ర స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సంతోష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శాస్త్ర స్కూల్ వద్ద నిరసన తెలిపారు. అధికఫీజులు వసూళ్లు, పనిచేసే టీచర్లకు సమయానుకులంగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో మహేశ్, రాహుల్, పర్వతాలు, జానీ, దేవ్‌సింగ్ ఉన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

వంగూరు, ఫిబ్రవరి 26 : మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూపర్‌వైజర్ ప్రమోద్‌కుమార్ సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, రోజమ్మ పాల్గొన్నారు.

వదంతులు నమ్మొద్దు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 26: గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు గానీ, గ్రామంలోని ప్రజాప్రతినిధులకు గానీ సమాచారం ఇవ్వాలని ఎస్సై సతీశ్ మండల ప్రజలను కోరారు. ఇటీవల సోషల్ మీడియాలో పిల్లల కిడ్నాప్ గ్యాంగులు సంచరిస్తున్నాయని వదంతులు వస్తున్నాయని, వాటిని ప్రజలు నమ్మరాదన్నారు. అనవసరమైన పోస్టులు సోషల్ మీడియాలో పెట్టినా, ప్రజలను ఇబ్బంది పెట్టే వదంతులు ప్రచారం చేసినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెంచుల సమస్యలు పరిష్కరిస్తాం

అమ్రాబాద్, ఫిబ్రవరి 26: కోనేరు సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వెంకటేశ్వర్లబావిలో మండల అధికారులు, చెంచు కమ్యూనిటీ వారితో ముఖాముఖి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో మోహన్‌లాల్, ఎంపీవో వెంకటయ్యతో పాటు అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు చెంచులతో సమావేశమయ్యారు. చెంచులు తాగునీటి సమస్య, ఉపాధిహామీ డబ్బులు సకాలంలో అందడం లేదని, పీఎం కిసాన్, వంద రోజుల పనిదినాలు తదితర సమస్యలపై తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో సీతారాం పాల్గొన్నారు.

ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయం సేకరించాలి

బల్మూరు,ఫిబ్రవరి 26: ఉమామహేశ్వర ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయం, రైతుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత పనులు చేపట్టాలని భూనిర్వాసిత రైతులు సీతారాంరెడ్డి, తిరుపతయ్య, నాగయ్య, వెంకటస్వామి, కృష్ణయ్య అన్నారు. సోమవారం ప్రజావాణిలో వెళితే అధికారులు స్పందించడం లేదన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు రద్దు చేయాలని, కేవలం కాల్వల ద్వారా సాగునీరు ఇవ్వాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉన్నతాధికారులను కోరారు.

వంగూరులో శివస్వాములతో ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

హామీలు అమలు చేసి తీరుతాం

● ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట, ఫిబ్రవరి 26: ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి తీరుతామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు హామీలు అమలు చేశామని, మరో రెండు హామీలను మంగళవారం చెవ్వేళ్ల సభ నుంచి సీఎం ప్రారంభిస్తారన్నారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు వచ్చాయన్నారు. సమావేశంలో నాయకులు మోపతయ్య, పాల్గొన్నారు.

పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

వంగూరు, ఫిబ్రవరి 26 : మండలకేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం శివస్వాముల మహాపడిపూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, జెడ్పీటీసీ అనురాధ పాల్గొని పూజలు చేశారు. అనంతరం శివస్వాములకు ఎమ్మెల్యే దంపతులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

లింగాల,ఫిబ్రవరి 26: సంత్‌సేవాలాల్ మహరాజ్ గొప్ప ఆధ్యాత్మికవేత్త అని ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం బంజారాకాలనీలోని మేరామ భవానీ ఆలయం ఆవరణలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. నలుమూలల నుంచి బంజారులు హాజరయ్యారు. ప్రధాన విధుల గుండాభారీ ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నేజమ్మ, జయరాం గురుస్వామి,డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్, శంకర్‌రాథోడ్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ కళలను ప్రోత్సహించాలి : గోరటి వెంకన్న

నాటక ప్రదర్శనలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 26: మండల పరిధిలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అక్కడ ప్రదర్శించిన చింతామణి నాటకం అలరింపజేసింది. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ గోరటి వెంకన్న హాజరై నాటకాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో అంతరించిపోతున్న కళలను తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ, మాజీ సర్పంచ్ సత్యం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవికుమార్, సింగిల్ విండో డైరెక్టర్ బాలస్వామి, మాజీ సర్పంచ్ చిన్నయ్య, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, పుట్ట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డబ్ల్యూటీవో నుంచి భారత్ తక్షణమే వైదొలగాలి

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 26: ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యూటీవో నుంచి భారత దేశం తక్షణమే వైదొలగాలని తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం, సీఐటీయూ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో మోటర్ సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల దేశ రైతాంగం కార్మికులు సంక్షోభంలో ఉన్నారని, భారతదేశాన్ని రక్షించుకోవాలంటే బీజేపీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలన్నారు. కార్యక్రమంలో పర్వతాలు, బాల్‌రెడ్డి, రమేశ్, నాగరాజుగౌడ్, శ్రీరాంనాయక్, కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలు విద్యార్థులు బాగా రాయాలి

మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజులు

● డీఈవో గోవిందరాజులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 26: విద్యార్థినీ, విద్యార్థులు బాగా చదువుకుని పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. సోమవారం మండలంలోని పాలెం గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం మిగిలిన 20 రోజులు అత్యంత కీలకమని, మయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని సబ్జెక్టులను ఏకాగ్రతతో చదవాలని చెప్పారు. మార్చి1వ తేదీ నుంచి జరిగే ప్రీ ఫైనల్ పరీక్షలను అందరూ రాయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్, ఉపాధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, పూర్ణచంద్రకళ తదితరులు ఉన్నారు.

అడవిలో చెట్లు నరికిన వారిపై కేసు

● ఫారెస్టు రేంజర్ శరత్ చంద్రారెడ్డి

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 26: అడవి లో అక్రమంగా చెట్లు నరికిన దంపతులను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశామని ఫారెస్టు రేంజర్ అధికారి శరత్ చంద్రారెడ్డి తెలిపారు. అమరగిరి సెక్షన్ రేంజ్ పరిధిలో నార్లాపూర్‌కు చెందిన శాంతమ్మ దంపతులు సోమవారం చెట్లను నరికి చదును చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. ఫారెస్టు సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

జూనియర్ కళాశాలకు ఫ